# ప్రభువైన యేసు, మన ప్రార్థన జీవితం

యేసు ప్రార్థనాపరుడు. ఇతరులు నిద్రించుచుండగా, ఆయన ఉదయమున పెందలకడనే లేచి ఆయన తరచుగా ప్రార్థనకు వెళ్లేవారు. ఆయన మనః పూర్వకంగాను దినమంతటిలో నిలకడగాను ప్రార్థన చేస్తుండేవారు. ఆయన చుట్టు జనసమూహాలు మూగి, ఆయన సమయాన్ని ఎంత గ్రహించినా, ప్రభువు ఎప్పుడూ ప్రార్థనకు సమయాన్ని నిలుపుకునేవారు. ఒక సందర్భంలోనైతే ఆయన ఒక రాత్రియంతా ప్రార్థనలో గడిపారు. ప్రార్థన అనే ప్రశస్తమైన ఆధిక్యతను ఆయన ఎన్నడు అలక్ష్యం చేయలేదు. మనము కూడ చేయకూడదు. ఇందులో, తక్కిన విషయాలలోవలె, ప్రభువైన యేసు మనకు మాదిరి ఉంచి పోయారు.

ప్రభువు జీవితంలోని గొప్ప కార్యాలన్నీ ప్రార్థనను వెంబడించాయి. యోహాను చేత బాప్తిస్మంపొంది బహిరంగ పరిచర్యకు ముందు ఆయన ప్రార్థించి ఆరంభించారు. ఆయన తన పన్నిద్దరిని ఏర్పరచుకొనకముందు "ప్రార్థన చేయుటకు కొండకు వెళ్లి, దేవుని ప్రార్థించుటయందు రాత్రిగడిపెను" (లూకా 6:12). ఆయన రూపాంతరము ప్రార్థనను వెంబడించినట్టు పేతురు, యాకోబు, యోహానులు చూచారు. ఆయన ప్రార్థించుచుండగా, "ఆయన ముఖరూపము మారెను; ఆయన వస్త్రములు తెల్లనివై ధగధగ మెరిసెను" (లూకా 9:29). అపవాదిచే అరణ్యంలో ఆయన శోధింపబడడం దేవుని ఉగ్రతపాత్రను సంపూర్ణంగా త్రాగాలనే వ్యాకులతతో కూడిన తీర్మానం, దుష్టులును క్రూరులునైన మనుష్యుల చేతుల్లో ఆయన సిలువ మరణం – వీటిలో ప్రతిదీ బలపరచు ప్రార్థనా శక్తియందు నమ్మికయుంచి సహించినవే.

క్రీస్తు ప్రార్థనను అలవరచుకొనుచుండగా, ఆయన తన శిష్యులకు ప్రార్థనను గూర్చి బోధించారు. ఆయన చిత్తానుసారమైన వారి విన్నపములకు దేవుడు ప్రతిఫలమిస్తాడని నమ్మికతో ఎడతెగక ప్రార్థించుడని ప్రభువు వారికి బోధించారు. క్రమముగాను, మనః పూర్వకముగాను, నిరీక్షణా తత్వంతోను ప్రార్థించుడని ఆయన తెలిపారు. క్రీస్తు ప్రభువుతో మన సహవాసము నిజమైనదిగాను ఫలభరితమైనదిగాను ఉండగోరినట్లయితే, మనము ఆయన వలనే ప్రార్థనా అలవాటులో మనం సంపూర్ణంగా లీనమైపోయేలా నేర్చుకోవాలి. "ప్రభువా, మాకు ప్రార్థించనేర్పుము" అనేది ఎడతెగని మన హృదయ వాంఛయైయుండాలి.

మనం క్రీస్తును అధికంగా ఎరిగేకొలది, ప్రార్థనలో ఆయనను విడిచియుండలేని (తప్పనిసరియైన) భాగస్వామిగా చేసికొనవలసియుంటుంది. "నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు" అని దీనిని ఆయన తన సొంత మాటలలో తెలిపారు (యోహాను 15:5). క్రీస్తు మనయందు నివసించులాగున, ఆయన కల్వరి సిలువలో మృతినొంది మూడవ దినమున లేపబడ్డారు. ఈ విధంగా, మనం ఆయనతో నిరంతరం ఉండులాగున మన శరీరముయొక్క పాపపు కార్యాలను నశింపజేయునట్లు ఆయన సహాయం చేస్తారు. ఆయన మన రక్షకుడు, క్షమాపణకొరకైన మన ప్రార్థనలకు బదులు అనుగ్రహించునట్లు ఆయన, ఆయన మాత్రమే మన ఏకైక నిరీక్షణయైయున్నారు. రమారమి రెండువేల

సంవత్సరాల క్రితం కార్చబడిన ఆయన పావనపుణ్య రక్తమునకు వేరుగా, మన పాపములనుండి పవిత్రులు కావాలనే మన విన్నపాలు అర్థంలేకుండా ఉంటాయి. "ఆయన వెలుగులో ఉన్నప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల అన్యోన్య సహవాసము గలవారమై యుందుము. అప్పుడు ... యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులునుగా చేయును" (1 యోహాను 1:7).

క్షమాపణ కొరకు దేవుని బ్రతిమాలుకొన నవసరం లేని ఏ ఒక్క దినమూ నాకు గడచిపోదు. ఆలాటి క్షమాపణను నా రక్షకుడు సాధ్యం చేశారని ఎరగడం ఎంత ఆదరణగా ఉంటుంది?

దేవుని కృపాసనము ఎదుట ఎల్లప్పుడు నాకొరకు విజ్ఞాపనము చేయుటకు నిరంతరము జీవించు యేసు మనకు గొప్ప ప్రధాన యాజకుడై యున్నాడు (హెబ్రీ. 7:25). మన పక్షముగా చేయబడు క్రీస్తు యొక్క యాజకత్వపు విజ్ఞాపనముద్వారా మనము దేవుని కృపాసనము నొద్దకు సమీపించినప్పుడు, ఆయన మన ప్రతి అవసరతను ఆయన ఎరిగినవాడై యుంటాడని మనం గాఢంగా తాకబడ్డాం (హెబ్రీ. 4:14-16). శరీరంలో నీవు నేను ఏ బలహీనతలను అనుభవించామో, ఆయన కూడా వాటిని అనుభవించారు. ఆయనకు మనకు ఉన్న వ్యత్యాసమేమంటే, ఆయన మనకు రక్షకుడుగా యోగ్యతపొందునట్లు తన బలహీనతలకు ఆయన తన్నుతాను లోబరచుకోలేదు.

శోధకుని శక్తిని ప్రతిఘటించడానికి మనం పడే తంటాలు క్రీస్తు ఎరుగునా? ఎరుగును, ఆయన మనవలెనే అన్ని విధముల శోధింపబడినను పాపము లేనివాడుగా ఉండెను. మనం తొట్రుపడి, పడిపోయినప్పుడు ఆయన కనికరమును దయయుగలవాడై యుండునా? అవును. అందుకే సమయోచిత సహాయము కొరకు కృపపొందునట్లు ఆయన మనలను కృపాసనము నొద్దకు ఆహ్వానిస్తున్నారు.

క్రీస్తు యొక్క కనికరముగల అక్కరను ఈ క్రింది రమ్యమైన పాట వర్ణిస్తుంది:

> గొప్ప వైద్యుడు యిప్పుడు సమీపముగా ఉన్నాడు,
> దయాకనికరములు గల యేసు;
> కృంగిపోయిన హృదయాలు ఉల్లసింప ఆయన పలుకుచున్నారు;
> ఓ, యేసు యొక్క స్వరమును విను.[1]

నీ బలహీనతలో, యేసు వైపు చూడు, ఆయన తన ఆత్మద్వారా అంతరంగ పురుషునియందు నిన్ను బలపరచును (ఎఫెసీ. 3:16బి). "సాధారణముగా మనుష్యులకు కలుగు శోధన తప్ప మరి ఏదియు మీకు సంభవింపలేదు. దేవుడు నమ్మదగినవాడు; మీరు సహింప గలిగినంతకంటె ఎక్కువగా ఆయన మిమ్మును శోధింపబడనియ్యడు. అంతే కాదు, సహింపగలుగుటకు ఆయన శోధనతోకూడ తప్పించుకొను మార్గమును కలుగజేయును" (1 కొరింథీ. 10:13). మనకొరకు విజ్ఞాపన చేయు యేసు క్రీస్తుకు (రోమా. 8:34), మన ప్రతి బలహీనత తెలుసు, మనం పడిపోనవసరం లేకుండ సహాయము చేయుటకు ఆయన యిష్టపడుతున్నారు.

ఆయన నామములో, ఒక్క ఆత్మయందే తండ్రి సన్నిధికి చేరగలిగియున్నాము (ఎఫెసీ.

2:18). తన నామములో తండ్రికి ప్రార్థించుమని ఆయన మనకు ఆదేశిస్తున్నారు. మనం అంగీకరింపబడగోరితే, మనం అలా చేయవలసియుంటుంది. "మీరు నా నామమున దేని నడుగుదురో తండ్రి కుమారునియందు మహిమపరచుటకై దానిని చేతును. నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును" (యోహాను 14:13, 14). "మీరు తండ్రిని నా పేరట ఏమి అడిగినను ఆయన మీకు అనుగ్రహించునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (యోహాను 16:22బి).

"క్రీస్తు నామమున" ప్రార్థించడమంటే, మన ప్రార్థనలకు మన వ్యక్తిగతమైన "ఆమేన్" చెప్పక ముందు ఆ ప్రయోగాన్ని కేవలం కలిగియుండడమే కాదు! అది లేఖనానుసారమైన అలవాటే – నిశ్చయం చేసికొనడానికి – నేను అలా చేస్తాను, యితరులు అలాగే చేయాలని నేను బోధిస్తాను. అయితే, యేసు నామమున ప్రార్థించడమంటే, అంతకంటే ఎక్కువ అవసరమైయుంది.

"యేసు నామమున" ప్రార్థించడమంటే, యేసు క్రీస్తు యొక్క అధికారము, ఆయన వెక్తిత్వం ద్వారా ప్రార్థనయందు దేవుని సమీపించుట – ఆయనయే తండ్రి సన్నిధికి చేరే అవకాశ భాగ్యాన్ని కల్పించారు. ఆయన లేకుండ ఆత్మసంబంధమైన విలువగాని, ప్రాముఖ్యతగాని కలిగినది ఏమి చేయజాలము.

"యేసు నామమున" ప్రార్థించడం అంటే, దేవుని సన్నిధికి చేరగలిగే మన ఏకైక విధానం, ప్రభువైన యేసు యొక్క యోగ్యతల మూలంగానే. క్రీస్తుతో మనకు సజీవమైన స్థిరమైన బాంధవ్యం లేకుంటే, ప్రార్థనలో పరిశుద్ధ దేవుని సన్నిధికి వచ్చుటకు మనం అపాత్రులమై యుంటాం. క్రీస్తు యోగ్యుడు, ఆయనతో మనకున్న సహవాసమును బట్టి, మనపట్ల నమ్మదగిన ప్రధాన యాజకుడుగా సమయోచితమైన సహాయము కొరకు కృపపొందునట్లు మనము కృపాసనమునకు చేరుకుంటాం.

కేవలం క్రీస్తుయొక్క ప్రాయశ్చిత్తపు రక్తమునుబట్టి, క్షమాపణ కొరకును, మన్నింపుకొరకును మనము దేవుని వేడుకోగలం. కనికరమును నమ్మకమును గల ప్రధానయాజకుడుగా ఆయన విజ్ఞాపనా కార్యాన్నిబట్టి, అడిగిన దానికి మనము కనికరము పొందువారమై యుంటాం.

మనం ప్రార్థించేటప్పుడు, "యేసు నామమున" ప్రార్థించడమంటే ఏమిటో మనం జ్ఞాపకం ఉంచుకోవలసి యుంది. క్రీస్తుయొక్క అధికారమును బట్టి ప్రార్థించుటవలన, ఫలభరితము గాను దేవునికి మహిమకరముగాను బలముగలదిగాను అవి ఉంటాయి.

-Harry Gipson

# దేవుడు పాపుల మనవి ఆలకించునా?

> దేవుడు పాపుల మనవి ఆలకింపడని యెరుగుదుము. ఎవడైనను దేవ భక్తుడైయుండి ఆయన చిత్తము చొప్పున జరిగించిన యెడల ఆయన వాని మనవి ఆలకించును (యోహాను 9:31).

పరాయి పాపి, తన రక్షణకై ప్రార్థనచేసినప్పుడు (ఎన్నడు క్రైస్తవుడు కానివాడు) దేవుడు వాని మనవి ఆలకించడని "రుజువు" చేయడానికి యోహాను 9:31 ఉపయోగించబడింది. రక్షింపబడడానికి క్రైస్తవేతరుడు ప్రార్థించుమని చెప్పినట్టు క్రొత్త నిబంధన ఎక్కడే చెప్పలేదు. పైగా, ప్రభువునందు విశ్వసించి విధేయులు కమ్మని క్రొత్త నిబంధన శ్రోతలు బోధించబడ్డారు (ఉదాహరణకు, అపొ. 2:36–38 చూడు). ఈ సత్యాలను స్థాపించడానికి యోహాను 9:31 శ్రేష్ఠమైన లేఖన భాగం కాదు: (1) మాటలు పలికినవాడు దైవప్రేరేపితమైన వాడుకాడు; (2) "పాపులు" అనే పదము దూరస్థులైన పాపులుకారు. వారు నమ్మకస్థులు దేవుని పిల్లలు (అంటే, అవిధేయులైన ఇశ్రాయేలీయులు).

ఆయనకు వ్యక్తిగతంగా లోబడడానికి భిన్నంగా రక్షణ కొరకు దేవుడు పాపుల మనవి ఆలకించడనేది సత్యమే (మత్తయి 7:21–23). తన పిల్లల మనవి ఆలకించినట్టు క్రైస్తవేతరుల మనవి దేవుడు ఆలకించడన్న మాటకూడ వాస్తవమే (మత్తయి 7:11). (నీవు నీ పిల్లల కోర్కెలకంటే, నీ పొరుగువారి పిల్లల కోర్కెలు తీర్చటం జరుగుతుందా?). ఏదియెలాగున్నా, రక్షింపబడని కనీసం ఒక్క వ్యక్తి పార్థనను దేవుడు విన్నట్టు రికార్డు ఉంది: అతడు కొర్నేలి (అపొ. 10:1–5; 11:14). (సువార్తకు లోబడడానికి వేరుగా కొర్నేలి ప్రార్థన అతని రక్షించలేదు, కాని అతని ప్రార్థనను దేవుడు విన్నాడు).

బైబిలుతో బాగా పరిచయమున్నవారు యోహాను 9:31ని నీ మీదికే త్రిప్పవచ్చు. తన పాపక్షమాపణకొరకు బాప్తిస్మము పొందవలసిన వ్యక్తితో నేనొకప్పుడు బైబిలు చదువుతున్నాను, అతడు యోహాను 9:31ని కోట్ చేసి, "దేవుడు, పాపుల మనవి ఆలకించడు, కాని దేవుడు నా ప్రార్థనలు వింటాడు. గనుక, నేను పాపిని కాను, నాకు బాప్తిస్మం అక్కరలేదు" అని అన్నాడు.

యోహాను 9:31 మీదగాని లేక మరి ఏ యితర లేఖన భాగం మీదనే గాని మనం ఉపదేశించేటప్పుడు, మనం లేఖనాన్ని ఎలా ఉపయోగిస్తామో జాగ్రత్తగా ఉండాలి. మనం ఎల్లప్పుడును బహు యథార్థవంతులమై యుండాలి.

డేవిడ్ రోపర్